Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 302
పేజీలు : 4
శుక్రవారం 05.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ







# సీఎం రేవంత్ ప్రాజెక్టుల బాట



- ఎత్తి పోతుల పథకాలు పరిశీలన
- ఉమ్మడి మహబూబ్ నగర్ లో సుడి గాలి పర్యటన



**టీ మీడియా, జూన్ 4, మహబూబ్‌నగర్:** మక్తల్ –నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్‌ను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పనులను పరిశీలించడానికి ఈరోజు బెంగుళూరు నుంచి నేరుగా నారాయణపేట జిల్లా మక్తల్ చేరుకున్న ముఖ్యమంత్రి మొదటగా మక్తల్ -- నారాయణపేట -- కొడంగల్ ఎత్తిపోతల పథకంపై జరుగుతున్న పనులను వివరించే ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎత్తిపోతల ప్రాజెక్టు ప్యాకేజీ –1 సైట్ వద్దకు చేరుకుని అక్కడ పనులను పరిశీలించారు. ప్యాకేజీ –1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత మేరకు పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటుపనులనుప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులుఉన్నారు. జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న స్టేజీ –1 పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. నీటి పారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి పలు సూచనలు చేశారు.

### కొడంగల్ ఎత్తిపోతల పథకం

ఉమ్మడి మహబూబ్‌నగర్ నీటి పారుదల ప్రాజెక్టుల పనులను పరిశీలించడానికి జిల్లాలో సుడిగాలి పర్యటన చేస్తున్న ముఖ్యమంత్రి మక్తల్ -- నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కోయిల్ సాగర్ ప్రాజెక్టు, భీమా, కృష్ణా నదులపై ప్రతిపాదిత బ్యారేజీల నిర్మాణం, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డ్యామ్ సైట్‌ను ఏరియల్ సర్వే చేశారు. అక్కడి నుంచి జోగులాంబ గద్వాల జిల్లా ధారూర్ మండలం గూడెందొడ్డి చేరుకున్న ముఖ్యమంత్రి గారు నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం స్టేజీ –1 పంప్ హౌజ్ పనులను పరిశీలించారు. మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , వాకిటి శ్రీహరి తో కలిసి ఆ ప్రాజెక్టుపై రూపొందించిన లఘు చిత్రాన్ని వీక్షించారు.

# రిజర్వాయర్లలో అంతంత మాత్రంగా నీటి నిల్వ

- ఈసారి సాగుకు ఆగాల్సిందేనా!



**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :** కృష్ణా, గోదావరి బేసిన్లలోని రిజర్వాయర్లలో ప్రస్తుత నీటి నిల్వలతో మరో నెల రోజులు తాగునీటికి ఎటువంటి సమస్య లేకపోయినా, సాగునీటికి మాత్రం పైన ఉన్న రాష్ట్రాల్లో వర్షాలు కురిసి అక్కడి రిజర్వాయర్లు నిండే వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. నాగార్జునసాగర్, శ్రీరామసాగర్, శ్రీశైలం ఇలా ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. మే నెలతో ముగిసిన నీటి సంవత్సరంలో కృష్ణా, గోదావరి బేసిన్లలోని రిజర్వాయర్లలోకి ఊహించని ప్రవాహాలు వచ్చాయి. గోదావరి నుంచి సుమారుగా 4640, కృష్ణా నుంచి 1660 మొత్తంగా 6300 టీఎంసీలు సముద్రం పాలయ్యాయి. ఇంత భారీ ప్రవాహాలు వచ్చినా రిజర్వాయర్లు అన్నీ ఖాళీ చేసి మళ్లీ వరద నీటి కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది.

### క్యారీ ఓవర్ స్టోరేజి

నీటి వరద ప్రవాహం సెప్టెంబర్, అక్టోబర్? నెలల్లో ఎక్కువగా ఉన్నప్పుడు క్యారీ ఓవర్ స్టోరేజి కింద నిల్వ చేసుకొని తర్వాత సంవత్సరం వినియోగించుకునే అవకాశం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ, పునర్విభజన తర్వాత కానీ ప్రతి సంవత్సరం వచ్చిన నీటిని వాడుకోవడం, సముద్రానికి వదిలేయడం తప్ప క్యారీ ఓవర్ కింద వినియోగించుకున్న దాఖలాలు చాలా అరుదుగా ఉన్నాయి. వానాకాలం సీజన్ ప్రారంభమయ్యే జూన్ నాటికి ఎగువన ఉన్న ఆలమట్టి డ్యాం, నారాయణపూర్ రిజర్వాయర్లలో గత ఏడాది సీజన్ ప్రారంభం నాటితో పోల్చితే ఇప్పుడు చాలా తక్కువ నీటి నిల్వలు ఉన్నాయి. అందుబాటులో ఉన్న నీటిని కూడా కాలువలకు ప్రత్యేకించి నారుమళ్లకు వదిలారు.

### నారాయణపూర్‌లో మెరుగ్గానే

ఆలమట్టి డ్యాంలో గత ఏడాది జూన్ కంటే ప్రస్తుతం సుమారు 30 టీఎంసీల వాటర్ తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం 24 టీఎంసీలే ఉన్నా, డెడ్‌స్టోరేజి పోను నామమాత్రంగానే అందుబాటులో ఉండగా, ఇందులో కాలువలకు 2824 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దిగువన ఉన్న నారాయణపూర్‌లో గత ఏడాది లాగానే నీటి నిల్వ కొంత మెరుగ్గా ఉంది. వర్షాలు ఆలస్యమైనా ఈ నెలాఖరు వరకు సాగునీటికి కూడా సరిపడేలా నారాయణపూర్‌లో నిల్వలు ఉన్నాయి. ఆలమట్టి, నారాయణపూర్‌లకు 110 టీఎంసీలు వచ్చిన తర్వాత కానీ దిగువకు నీటి విడుదల ప్రారంభం కాలేదు. జూన్, జులై నెలలో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయకూడదని ప్రాజెక్టు రూల్‌కర్వ్ స్పష్టంగా చెబుతున్నా, దాన్ని పాటిస్తున్న సందర్భాలు చాలా తక్కువగా ఉన్నాయి.ఇందిరా ప్రియదర్శిని జూరాలలో 6 టీఎంసీలు ఉండటంతో పాటు స్థానికంగా కురిసిన వర్షాలతో కొంత వరద ప్రవాహం ఉండగా, కాలువలకు కూడా కొంత నీటిని రిలీజ్? చేస్తున్నారు. తుంగభద్ర మాత్రం ఖాళీగా ఉంది. ఈ రిజర్వాయర్‌లోకి 100 టీఎంసీలు వస్తే కానీ దిగువకు వదలరు.

### పూడిక కారణంగా 80 టీఎంసీలకు తగ్గింది

తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం రిజర్వాయర్?లో కనీస నీటిమట్టం కంటే తక్కువగా నిల్వ ఉంది. గత ఏడాది కంటే 10 టీఎంసీల నీరు తక్కువగా ఉంది. దిగువన ఉన్న నాగార్జునసాగర్ ఆయకట్టు కూడా శ్రీశైలంలోకి వచ్చే నీటి ప్రవాహం పైనే ఆధారపడి ఉంది. గోదావరి నది బేసిన్‌లో ప్రధానమైన శ్రీరామసాగర్‌లో 16.41 టీఎంసీల నీరు ఉంది. పూడిక కారణంగా శ్రీరామసాగర్ రిజర్వాయర్ సామర్థ్యం కూడా 80 టీఎంసీలకు తగ్గిపోయింది. సింగూరు మినహా బేసిన్‌లోని మిగిలిన రిజర్వాయర్లలో నీటి నిల్వలు గత ఏడాది కంటే కొంత మెరుగ్గా ఉండటంతో తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, సాగునీటికి మాత్రం వర్షాలు ప్రారంభమైన తర్వాత వచ్చే ప్రవాహంపైనే ఆధారపడాల్సి ఉంటుందని నీటిపారుదల శాఖ అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# ఆ ఉద్యోగుల విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు


- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయా లు



**టీ మీడియా, జూన్ 4, : అమరావతి** అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి అంశాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ–2025 ముసాయిదాను ఆమోదించింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు కేబినెట్ అనుమతించింది. నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మూడు గంటల పాటు కేబినెట్ భేటీ జరిగింది.ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ పాలసీ–2026కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపునను ఆమోదించింది. మానవ అవయవ మార్పిడి చట్టం అమలుకు ఆర్డినెన్స్ జారీ చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. చీరాల, విశాఖపట్నంలో బీచ్ షాక్స్ ఏర్పాటుకు ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలకు కేబినెట్ ఆమోదించింది. జలవనరుల శాఖలో పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. కృష్ణా నది తీరంలో "అమరావతి ఐ" ప్రాజెక్టు అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు అమాత్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు జిల్లాలో వ్యవసాయ శాఖ భూమిపై పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 30 ఏళ్ల లీజు ఇచ్చేందుకు మంత్రులు అనుమతించారు. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నుంచి రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో "అమరావతి ఐ" ప్రాజెక్టు అభివృద్ధికి టెండర్లకు అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.

### పాత పింఛను అమలు

ప్రభుత్వరంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచింది. ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎంపికై వివిధ కారణాలతో ఆ పరిధిలోకి వచ్చిన ఉద్యోగులకు పాత పింఛను అమలు ప్రతిపాదనలకు కేబినెట్ సమ్మతి తెలిపింది. అలాగే నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలో సవరణలను ఆమోదించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ ను జూలై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.



# పల్నాడు జిల్లాలో దారుణం..

### -వీడియో తీస్తూ మహిళపై అన్నదమ్ముల లైంగిక దాడి

**టీ మీడియా, జూన్ 4, అమరావతి బ్యూరో :** ఏపీలోని పల్నాడు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలో ఓ మహిళపై అన్నదమ్ములిద్దరు వీడియో తీస్తూ లైంగిక దాడికి పాల్పడ్డారు. సత్తెనపల్లి సీఐ కిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నకరికల్లు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ తన భర్తతో విడాకులు తీసుసుకొని తమ ముగ్గురు కూతుళ్లతో జీవిస్తున్నది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి సుధాకర్‌తో సదరు మహిళకు వివాహేతర సంబంధం ఏర్పడింది.ఈ క్రమంలో సుధాకర్ సదరు మహిళకు ఫోన్ చేసి మట్లాడే పని ఉందని ఊరి చివరికి పిలిపించుకున్నాడు. అప్పటికే తాగి ఉన్న సుధాకర్ తన సోదరుడు శ్రీనుతో కలిసి మహిళను చెట్టుకు కట్టేసి వీడియో తీస్తూ లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆమె అతి కష్టంగా తప్పించుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నిందితులిద్దరు పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు. కాగా, సుధాకర్‌పై గతంలో ప్రేమ, పెళ్లి పేరుతో ముగ్గురు యువతుల్ని మోసగించినట్లు సమాచారం.






# ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

- నలుగురు మృతి- 20మందికిపైగా గాయాలు



**టీ మీడియా, జూన్ 4, బిహార్ :** బిహార్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ముజఫర్‌పూర్‌లోని ప్రసాద్ అనే ప్రైవేటు ఆసుపత్రి ఐసీయూలో మంటలు చెలరేగి నలుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారు. 20మందికి పైగా గాయపడ్డారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ప్రసాద్ ఆస్పత్రిలోని ఐదో అంతస్తులో ఉన్న ఐసీయూలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో మంటలు చెలరేగిన వెంటనే అవి వేగంగా వ్యాపించాయి. దీంతో ఐసీయూ మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, స్థానిక అధికారులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎనిమిది అగ్నిపమాక యంత్రాలతో గంటల తరబడి శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. మంటలు అదుపులోకి వచ్చే వరకు ఆస్పత్రి పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఎబోలా వైరస్?

• **అనుమానితుల గుర్తింపు**

**టీ మీడియా, జూన్ 4, ఢిల్లీ బ్యూరో :**

ప్రపంచవ్యాప్తంగా ఎబోలా ఆందోళనల నేపథ్యంలో భారత్?లోనూ వైరస్? కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లాలో ఎబోలా వైరస్ అనుమానితులను గుర్తించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కాంగో, ఇథియోపియా, ఉగాండా దేశాల నుంచి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అభిజిత్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వ్యక్తుల ఆచూకీని గుర్తింపు, వారి పర్యవేక్షించే ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే, ఇప్పటివరకు వారిలో ఎవరికీ ఎబోలా సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపింది. ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొంది.

**భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ**

ఇదిలా ఉండగా కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చిన ప్రయాణికులు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ మంగళవారం ఓ ప్రకటన



చేసింది. భారత్‌లో ఇప్పటివరకు ఎబోలా కేసులు ఏవీ నిర్ధరణ కాలేదని క్లారిటీ ఇచ్చింది. ఎవరైనా గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశం నుంచి వచ్చినా, లేదా ఆ దేశం మీదుగా ప్రయాణించినా జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని చెప్పింది. వెంటనే ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని పేర్కొంది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని వివరించింది. ఈ సందర్భంగా అధికారుల సాయం కోసం 1075 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని వివరించింది.

**ఎయిర్‌పోర్టుల్లో కఠిన తనిఖీలు**

అంతేకాకుండా, భద్రత, ముందు జాగ్రత్త చర్యగా ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కఠినమైన తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కఠిన తనిఖీలు చేపట్టారు. అలాగే సముద్ర ఓడరేవుల వద్ద కఠినమైన నిఘాను కొనసాగిస్తున్నారు. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాదం ఉన్న దేశాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్, వైద్య పరీక్షలను తప్పనిసరి చేశారు. అంతేకాకుండా, ఎబోలా అనుమానిత కేసులను ఎదుర్కోవడానికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, ఆసుపత్రులను సిద్ధం చేశాయి. మరోవైపు కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండిబుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించినట్లు వెల్లడించింది. వ్యాధి సోకిన వారిని కనుగొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు చెప్పారు. ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా, ఒకరు మరణించారు. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. అటు ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది. ఇదిలా ఉండగా, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. సూడాన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా అతడికి ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన వైద్యసిబ్బంది, అతన్ని గాంధీ ఆసుపత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీ కి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## దేశంలోకి నేడు నైరుతి రుతుపవనాల ఎంట్రీ..

• **అతి భారీ వర్షాల హెచ్చరిక**

**టీ మీడియా, జూన్ 4, ఢిల్లీ బ్యూరో :**



కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోకి గురువారంనాడు (జూన్ 4) నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే రోజుల్లో దేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయని అంచనా వేసింది. ఐఎమ్‌డీ హెచ్చరికల ప్రకారం పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి వాతావరణశాఖసూచనలనుపాటించాల నిఅధికారులుసూచించారు. రాబోయే ఐదు నుంచి ఏడు రోజుల పాటు కేరళలోని అనేక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎమ్‌డీ తెలిపింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లో నీటి ముంపు పరిస్థితులు ఏర్పడే అవకాశముందని హెచ్చరించింది. నిరంతర వర్షాల ప్రభావంతో ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గి, ప్రజలకు ఎండల నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉంది. ఢిల్లీలో కూడా నేడు మండుటెండల తీవ్రత కొంత తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రత 38 నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఆకాశం మేఘావృతంగా ఉండటంతో పాటు సాయంత్రం, రాత్రి వేళల్లో తేలికపాటి గాలులు వీచే అవకాశముందని తెలిపింది. కొత్తగా ఏర్పడిన పశ్చిమ అవాంతరాల ప్రభావంతో ఉత్తర భారత కొండ ప్రాంతాల్లో వాతావరణం ఆహ్లాదకరంగా మారనుంది. హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో వడగళ్ల వాన కురిసే అవకాశం ఉండగా, ఉత్తరాఖండ్ ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎమ్‌డీ తెలిపింది. పర్యాటకులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తమ ప్రయాణ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా, బీహార్ ప్రజలకు రాబోయే రెండు నుంచి మూడు రోజుల పాటు వేడి నుంచి ఉపశమనం లభించే అవకాశం కనిపించడం లేదు. పలు జిల్లాలకు వడగాలుల హెచ్చరికలు జారీ చేసిన ఐఎమ్‌డీ, జూన్ 10 తర్వాత రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అలాగే ఉత్తరప్రదేశ్ పశ్చిమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసి ఉష్ణోగ్రతలను తగ్గించే అవకాశముందని పేర్కొంది.

# సమగ్ర అభివృద్ధే ధ్యేయం: మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, జూన్ 4, పెబ్బేరు :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణములో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 1 2 3 వార్డులో నిర్వహించిన వార్డు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వార్డు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలుఅందజేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని డ్రైనేజీలు సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ సిబ్బందితో నిరంతరం పారిశుధ్య పనులు చేయిస్తున్నట్లు తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించేది లేదని స్పష్టం చేశారు వార్డు ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి




తీసుకురావచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కౌన్సిలర్లు కరుణ శ్రీ సాయినాథ్ దాసరి జములమ్మ పర్వీన్ షకీల్ హరి శంకర్ నాయుడు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్ మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు పట్టణ మెప్మా అధ్యక్షురాలు జ్యోతి సీనియర్ నాయకులు వెంకటరమణ జగదీశ్వర్ రెడ్డి రణధీర్ రెడ్డి దాబా సత్యనారాయణ రెడ్డి వినయ్ సునీల్ ఉత్తమ్ వార్డు అధికారులు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

• **భారీగా ఆస్తి నష్టం**

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ నగరంలో అమీర్‌పేటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మెట్రో పిల్లర్ నంబర్ 1043 వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ రెండో అంతస్తులోని కేఎస్‌ఆర్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. ఫైర్? సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని 8 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో కాంప్లెక్స్‌లోని ఇతర దుకాణాలకూ సైతం మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన పోలీసులు ఇతర దుకాణాల్లోని వారిని ఖాళీ చేయించారు. పోలీస్, ఫైర్, హైడ్రా, ఎస్డీఆర్?ఎఫ్, జీహెచ్?ఎంసీ సిబ్బంది ప్రమాద స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

**ప్రమాదంలో భారీగానే ఆస్తి నష్టం**

అమీర్‌పేటలోని ప్రధాన రహదారికి సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ప్రమాదం జరగడంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ప్రాణనష్టంపై సమాచారం లేదు. ఆస్తినష్టం మాత్రం




భారీగానే జరిగినట్లుగా తెలుస్తోంది. మంటలు భారీగా వ్యాపించడం, సిటీ నడిబొడ్డున కావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పిల్లల బుక్స్, బట్టల షాపింగ్ కోసం వచ్చిన వారు మంటలను చూసి దిగ్భ్రాంతి చెందారు. ఫైరింజన్లతో పాటు వాటర్ వర్క్స్ ట్యాంకర్లు తెప్పించి అధికారులు మంటలార్పారు. రెండో అంతస్థులో దుస్తుల దుకాణం ఉంది. వెనుక భాగంలో ఏ షాపులు ఉన్నాయే తనిఖీ చేస్తేనే చెప్పగలం. అగ్ని ప్రమాదం జరిగినప్పుడే మా సిబ్బంది రెండో అంతస్థులో ఉన్నవారిని కాపాడారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకుంటాం. షాపింగ్ కాంప్లెక్స్‌లో హెల్మెట్ షాపు ఉండటంతో ప్లాస్టిక్ సామాగ్రి దగ్ధమై మంటల తీవ్రత ఎక్కువగా ఉంది" - శ్రీకాంత్, జూబ్లీహిల్స్ అడిషనల్ డీసీపీ

**ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి**

అమీర్‌పేటలోని శ్రీనివాసనగర్ వెస్ట్, మెట్రో పిల్లర్ నంబర్ 1043 సమీపంలో ఉన్న కెఎస్సార్ ఫ్యాషన్స్‌లో అగ్నిప్రమాదం సంభవించినట్లు వీసీ సజ్జనార్? తెలిపారు. "అత్యవసర సహాయక చర్యల కారణంగా, అమీర్‌పేట నుండి ఎస్సార్ నగర్ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనివల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం, విధుల్లో ఉన్న ట్రాఫిక్, అత్యవసర సిబ్బందికి సహకరించాలని ప్రజల్ని కోరుతున్నాం" అని ఎక్స్? వేదికగా తెలిపారు.

**మెట్రో సేవలకు అంతరాయం**

అమీర్?పేటలో అగ్ని ప్రమాదంతో మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడింది. ప్రమాద స్థలంలో దట్టంగా పొగలు అలుముకోవడంతో మెట్రో రైల్ రాకపోకలు కొద్దిసేపు నిలివేశారు. ప్రమాదం తీవ్రత తగ్గిన తరువాత మెట్రో సేవలు పునరుద్ధరించారు.

## ఢిల్లీలో హోటల్ అగ్నిప్రమాదం

• **యజమానిపై హత్య కేసు**

**టీ మీడియా, జూన్ 4, ఢిల్లీ బ్యూరో :**



ఢిల్లీలోని మాలవీయ నగర్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో హోటల్ యజమాని లవ్‌కేశ్ బజాజ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, ప్రస్తుతం పరారీలో ఉన్న హోటల్ మేనేజర్ కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనపై మాలవీయ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు, హోటల్ యజమాని లవ్‌కేశ్ బజాజ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)లోని 105, 326(ఫ్ర), 324(5), 125(ఖ), 125(ఎ), 287 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. నేరపూరిత హత్యకు సమానమైన చర్యలు, అగ్నిప్రమాదం ద్వారా ఆస్తి నష్టం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించడం వంటి ఆరోపణలను చేర్చారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యంపై ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగుతోంది.

**'నిర్వహణ బాధ్యతలు వేరొకరికి అప్పగించాను'**

అరెస్టు అనంతరం జరిగిన విచారణలో లవ్‌కేశ్ బజాజ్ పలు కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. హోటల్ నిర్వహణను స్వయంగా పర్యవేక్షించే సమయం తనకు లేదని, రోజువారీ కార్యకలాపాలన్నీ మరో వ్యక్తికి అప్పగించినట్లు పోలీసులకు తెలిపినట్లు తెలుస్తోంది. బిల్లింగ్, ఖాతాలు, నిర్వహణ వ్యవహారాలు అన్నీ అదే వ్యక్తి చూసుకునేవాడని విచారణలో పేర్కొన్నట్లు సమాచారం. హోటల్‌లో గదుల పరిమాణం పెంచడం, ఇతర నిర్మాణ మార్పులు చేయాలని కొందరు సూచించారని, అలాంటి మార్పులు సాధారణమేనని తనకు చెప్పినట్లు బజాజ్ విచారణలో వెల్లడించినట్లు వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, హోటల్‌కు తప్పనిసరిగా ఉండాల్సిన ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) లేకపోయిన విషయాన్ని కూడా అంగీకరించినట్లు సమాచారం.

**భద్రతా నిబంధనల ఉల్లంఘనపై అనుమానాలు**


ప్రాథమిక విచారణలో భవనంలో తీవ్రమైన భద్రతా లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అతిథులు బయటకు వెళ్లేందుకు ఒకే ప్రవేశ, నిష్క్రమణ మార్గం మాత్రమే ఉండటం, కిటికీలు మూసివేయబడటం, ప్రధాన ద్వారం సెన్సార్ ఆధారంగా పనిచేయడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో ఇవే ప్రాణనష్టాన్ని మరింత పెంచినట్లు అధికారులు భావిస్తున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించారా లేదా అన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది.

**రికార్డుల పరిశీలనలో పోలీసులు**

ప్రస్తుతం హోటల్‌కు సంబంధించిన విద్యుత్ శాఖ, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ విభాగాల అనుమతులను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిర్మాణ మార్పులకు అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై కూడా విచారణ జరుగుతోంది. అదనంగా, నిందితుడికి సంబంధించిన ఇతర ఆస్తుల వివరాలను కూడా సేకరిస్తున్నారు. హోటల్ యాజమాన్యం, నిర్వహణ బాధ్యతలు ఎవరి వద్ద ఉన్నాయనే అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా, కేంద్ర ప్రభుత్వ బీఎన్‌బీ పథకం కింద ఈ భవనానికి కేవలం ఆరు డబుల్ బెడ్ రూమ్స్? నిర్వహణకు మాత్రమే అనుమతి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే హోటల్‌లో బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం 25 గదులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భవనాన్ని బజాజ్ 2022లో కొనుగోలు చేసినట్లు సమాచారం. అంతకుముందు అక్కడ ఖాదీ దుకాణం ఉండేదని విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది. బుధవారం జరిగిన ఈ అగ్నిప్రమాదంలో మొత్తం 21 మంది మరణించారు. వారిలో 12 మంది విదేశీ పౌరులు, 9 మంది భారతీయులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు 58 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చి సమీప ఆస్పత్రులకు తరలించారు. మంటలు వేగంగా వ్యాపించడంతో పలువురు అతిథులు బయటకు రాలేకపోయినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సహాయక చర్యలు చేపట్టినప్పటికీ భారీ ప్రాణనష్టం సంభవించింది.

## టోర్నమెంట్ ప్రారంబించిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, జూన్ 4, పెబ్బేరు:**




వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణములో మహబూబ్ నగర్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ టోర్నమెంట్ కీ టీ షర్ట్స్ స్పాన్సర్ చేసినటువంటి సరోజినీ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ భరత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా అండర్ 14 మ్యాచ్ ప్రారంభకులు మున్సిపల్ చైర్ పర్సన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాజీ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్ అదేవిధంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి శేఖర్ రెడ్డి అదేవిధంగా బెక్కెం సర్పంచ్ ధార సింగ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అండర్ 14 ప్లేయర్స్ ను పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు అందరూ అభినందించి టాస్ వేయడం జరిగింది ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన పెబ్బేరు అండర్ 14 టీం బ్యాటింగ్ ఎంచుకొని138 టార్గెట్ ఇవ్వడం జరిగింది మొదటి ఇన్నింగ్స్ లో నీరజ్ 50 రన్స్ చేయడం జరిగింది తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ లో మహబూబ్ నగర్ టీం 13 ఓవర్లలో టార్గెట్ ను చేజింగ్ చేసి విజయం సాధించింది ఈ చేజింగ్ లో రాహుల్ 52 రన్స్ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎన్నిక అయ్యారు.

# తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు


• **మెదక్ జిల్లాలో తడిచిన ధాన్యం**

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**

ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. వాతావరణ శాఖ అంచనాల మేరకు పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు రైతులను నష్టం కలిగించాయి. అకాల వర్షాలతో ఎండ వేడి నుంచి కాస్త ఉపశమనం లభించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు భారీగా తగ్గడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

**తూకం వేసిన జొన్నలు వర్షార్పణం**

కామారెడ్డి జిల్లాలో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. కామారెడ్డి పట్టణంలో భారీ వర్షంతో కాలనీలు జలమయమయ్యాయి. దోమకొండ, బీబీపేట, మాచారెడ్డి, బిక్కనూరు, జుక్కల్ మండలాల్లో వర్షం కురిసింది. జుక్కల్ మండలంలో జొన్న సంచులు తడిసిపోయాయి. కొనుగోలు కేంద్రంలో తూకం చేసిన జొన్న సంచులను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు. సకాలంలో లారీలు



రాకపోవడంతో జొన్న సంచులు తరలించలేకపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**కాంటాల వద్ద తడిచిన ధాన్యం**

మెదక్ జిల్లాలో సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. నిజంపేట, రామాయంపేట, కొల్చారం, చేగుంట మండలలోని పలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం, తూకం వేసిన వేల బస్తాల ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ల ముందే తడిసి ముద్దవుతుంటే రైతులు ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోయారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి రెండు నెలలు గడుస్తున్నా లారీలు, హమాలి సమస్య నెలకొనడంతో కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం పేరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఆకాల వర్షాలతో తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.


**ప్రజలకు ఉపశమనం**

కరీంనగర్?లో కురిసిన వర్షానికి నగరం తడిసి ముద్దయింది. మూడు నెలలుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం ఇచ్చింది. జిల్లాలోని హుజూరాబాద్?లో సాయంత్రం నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఖరీఫ్ పంటకు ఇప్పటికే నారుమళ్లు వేసుకున్న రైతులు సరైన సమయానికి వర్షం

# 47 రోజుల పాటు 40 డిగ్రీలు..

• **10 ఏళ్ల రికార్డులు బద్దలు..**

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**




ఒకప్పుడు వేసవి అంటే ఏప్రిల్, మే నెలల్లో కొన్ని వారాల పాటు ఎండలు మండటం సహజం. కానీ 2026లో హైదరాబాద్ ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితి మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. ఈసారి నగరంపై సూర్యుడు కరుణ చూపలేదనే చెప్పాలి. ఉదయం మొదలైన వేడి అర్ధరాత్రి దాటినా తగ్గకపోవడంతో లక్షలాది మంది నిద్రలేని రాత్రులు గడిపారు. పగటిపూట రోడ్లపై అడుగు పెట్టడం కష్టమైతే.. రాత్రి వేళల్లోనూ ఉక్కపోత నుంచి ఉపశమనం దొరకలేదు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ 1 వరకు హైదరాబాద్‌లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదైన రోజులు ఏకంగా 47. గతంలో అత్యంత తీవ్రమైన వేసవిగా గుర్తింపు పొందిన 2015లో కూడా ఈ సంఖ్య 42 రోజులు మాత్రమే. అంటే పదేళ్ల క్రితం నమోదైన రికార్డును 2026 అధిగమించింది. మరోవైపు 2021లో కేవలం మూడు రోజులు మాత్రమే 40 డిగ్రీల మార్క్‌ను దాటడం పరిస్థితులు ఎంత వేగంగా మారుతున్నాయో తెలియజేస్తోంది.

ఈసారి అసలు ఆందోళన కలిగించిన అంశం కేవలం ఉష్ణోగ్రతలు మాత్రమే కాదు. ఆ వేడి నిరంతరాయంగా కొనసాగడమే. సాధారణంగా హీట్‌వేవ్ కొన్ని రోజులు ఉండి తగ్గిపోతుంది. కానీ ఈసారి దాదాపు రెండు నెలల పాటు నగరం మొత్తం వేడి బారినే పడింది. అంబర్‌పేట్ నుంచి గచ్చిబౌలి వరకు, హిమాయత్‌నగర్ నుంచి మేడిపల్లి వరకు దాదాపు ప్రతి ప్రాంతం ఒకే స్థాయిలో అధిక ఉష్ణోగ్రతలను చవిచూసింది. నిపుణులు దీనికి ప్రధాన కారణంగా అర్బన్ హీట్ ఐలాండ్ ప్రభావాన్ని చూపిస్తున్నారు. నగరం వేగంగా విస్తరిస్తుండటంతో సహజ వాతావరణ సమతుల్యత దెబ్బతింటోందని చెబుతున్నారు. ఒకప్పుడు చల్లదనాన్ని అందించిన చెట్లు, ఖాళీ ప్రదేశాలు, నీటి వనరుల స్థానంలో ఇప్పుడు కాంక్రీట్ అడవులు పెరిగాయి. ఎత్తైన భవనాలు, వెడల్పైన తారు రోడ్లు, భారీ నిర్మాణాలు సూర్యుడి వేడిని పీల్చుకుని గంటల తరబడి నిల్వ ఉంచుతున్నాయి. దీంతో పగటిపూట గ్రహించిన ఉష్ణం రాత్రివేళల్లో మళ్లీ వాతావరణంలోకి విడుదల అవుతోంది. ఫలితంగా సూర్యుడు అస్తమించినా నగరం చల్లబడటం లేదు. అందుకే రాత్రి సమయంలో కూడా ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. ఇంకో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. వేడిని తట్టుకునేందుకు ఎక్కువ మంది ఉపయోగిస్తున్న ఎయిర్ కండీషనర్లు కూడా సమస్యను మరింత పెంచుతున్నాయి. ఇళ్లలోని వేడిని బయటకు పంపే క్రమంలో అవి నగర వాతావరణంలో అదనపు ఉష్ణాన్ని కలుపుతున్నాయి. దీంతో బయట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. హైదరాబాద్‌లో చెరువులు, సరస్సులు, పచ్చని ప్రదేశాలు వేగంగా తగ్గిపోవడం కూడా పరిస్థితిని మరింత దిగజార్చింది. నీటి వనరులు సహజ శీతలీకరణ కేంద్రాలుగా పనిచేస్తాయి. కానీ పట్టణ విస్తరణలో భాగంగా వాటి విస్తీర్ణం క్రమంగా కుంచించుకుపోవడంతో నగరం తన సహజ చల్లదనాన్ని కోల్పోతోంది. 2026 వేసవి కేవలం ఒక సీజన్ కథ కాదు. భవిష్యత్తులో హైదరాబాద్ ఎదుర్కొనే వాతావరణ సవాళ్లకు ఇది ఒక హెచ్చరికగా నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికైనా పచ్చదనం పెంపు, జలాశయాల సంరక్షణ, అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే రాబోయే సంవత్సరాల్లో నగరంలో వేడి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే... 2026 వేసవి హైదరాబాద్‌కు కేవలం ఎండల కాలం కాదు, వాతావరణ మార్పులు నగర తలుపు తట్టిన సంవత్సరం.

## కాలుష్య నివారణ పై అవగాహన కార్యక్రమం

**టీ మీడియా, జూన్ 4, వనపర్తి బ్యూరో :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం నిస్వార్థ ఆర్గనైజేషన్ ఉ మై భారత్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన కాలుష్య నివారణ పై అవగాహన కల్పించడం జరిగింది. ప్లాస్టిక్ నిర్మూలన ఉ పర్యావరణ పరిరక్షణ అను అంశం పై విద్యార్థులకు చిత్రాలేఖనం పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు సంతోష్, బాలకృష్ణ, అరవింద్, ప్రధానోపాధ్యాయులు ఉమా దేవి, లావణ్య, నిమిషా, విద్యార్థులు పాల్గొన్నారు.




## విజయవంతమైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స


**టీ మీడియా, జూన్ 4, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో గురువారం మరో అరుదైన వైద్య సేవ విజయవంతంగా అందించడం జరిగింది. ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగం డాక్టర్స్, అనస్తేషియా డాక్టర్లు, ఇంచార్జ్ సిస్టర్ ఓటి విభాగం వారి ఆధ్వర్యంలో ఒక పేషెంట్ కి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (అడ్మిన్) ఎం.మధుకుమార్ మాట్లాడుతూ ఈ శస్త్ర చికిత్సలో ఉన్నత నాణ్యతా ప్రమాణాలు కలిగిన స్ట్రైకర్ ఇంప్లాంట్స్, అత్యాధునిక వైద్య పరికరాలు ఉపయోగించడం జరిగిందని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని అన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సహకారంతో ఏరియా హాస్పిటల్‌లో వివిధ రకాల ప్రత్యేక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని చెప్పారు. ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందిని డివైసిఎం అభినందించారు. ల

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎబోలా అలర్ట్

• **సుడాన్ ప్రయాణికుడికి వైరస్ హిస్టరీ**

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విదేశీ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్లు గుర్తించారు. సూడాన్ దేశానికి చెందిన మహమ్మద్ అనే ప్రయాణికుడు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్‌లో ఈ ప్రయాణికుడికి గతంలో ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్లు గుర్తించారు. ఎబోలా లక్షణాలు ఉండటంతో అధికారులు ఆ వ్యక్తిని గాంధీ ఆసుపత్రి ఐసోలేషన్?కు తరలించారు. శాంపిల్స్? సేకరించి సీసీఎంబీ పంపించినట్లు గాంధీ ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

# "అమ్మో జూన్" అనే భయం వద్దు

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**

జూన్? నెల వచ్చిందంటే చాలు గుండెలో రాయిపడినట్టవుతుంది. మధ్యతరగతి ప్రజల నుంచి సామాన్య ప్రజల వరకు ఖర్చుల చిట్టీని చూస్తే భయమేస్తుంటుంది. ఎందుకో తెలుసా? ఆర్థిక అవసరాలు అలా ఉంటాయి మరి. ఇలాంటి ఆర్థిక పరిస్థితుల నుంచి బయటపడాలన్న, సోషల్? మీడియాలో ఈజీ మనీ పేరుతో నడిచే క్రెడిట్?, లోన్స్?, అనవసర ఖర్చుల కోసం ఈఎంఐ (ఎవ్రీ మంథ్ ఇన్?స్టాల్?మెంట్?)కు దూరంగా ఉండాలన్న ఏం చేయాలో తెలుసుకుందాం రండి.



**ఆర్థిక ప్రణాళికలు తప్పనిసరి**

పిల్లల స్కూల్?, కాలేజీలు మొదలవుతాయి. వారికి కావలసిన పుస్తకాలు, బ్యాగ్?లు, యూనిఫామ్స్?, హాస్టళ్లలో ఉండే వారైతే లగేజి కోసం ఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తోంది. జూన్? అంటే ఎండ తీవ్రతకు నెమ్మదిగా గుడ్?బై చెప్పే సమయం. వర్షాలకు ఆహ్వానం పలికే టైం. వానాకాలం పెట్టుబడులు చుట్టుముడుతాయి. ఇంకా సీజనల్? వ్యాధుల బాధ వేధిస్తుంది. సరైన ఆర్థిక ప్రణాళికలను పాటిస్తూ ఈ నెల గండాన్ని గట్టెక్కించాలని ఆర్థిక నిపుణులు జాగ్రత్తలు చెబుతున్నారు.

**వీటికి దూరంగా ఉండడం మంచిది**

సామాన్య ప్రజల సమస్యలే లక్ష్యంగా చేసుకొని కొందరు సొమ్ము చేసుకోవాలనుకుంటారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడడానికి ఉచిత సలహాలు ఇస్తుంటారు. సోషల్ మీడియాల్లో స్మార్ట్?ఫోన్? వినియోగదారులను రుణ, లావాదేవీల ప్రకటనలు, క్రెడిట్? కార్డు సౌలభ్యాలు ఊరిస్తుంటాయి. నిజానికి వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఈఎంఐలు తీసుకుని నెలనెలా కడుతూ ఇబ్బందులు పడేకన్న అనవసర ఖర్చులు తగ్గించుకోవడం మేలు. అప్పుడే అమ్మో జూన్? అనే భయంపోతుంది. జీవితంపై భయం ఉండదు.

**ఆర్థిక అవసరాలు ఇలా ఉన్నాయి**

కాలేజీలు ప్రారంభమయ్యాయి. పాఠశాలలు ఈ నెల 12న మొదలుకానున్నాయి. దాదాపు అన్ని విద్యాలయాల్లో ప్రతి సంవత్సరం 3 లక్షల మంది ప్రవేశాలు తీసుకుంటున్నారు. డొనేషన్, అడ్మిషన్, యూనిఫాం, టెస్ట్?బుక్స్?, నోట్?బుక్స్?, బస్సు ఫీజుల కోసం సిద్ధంగా ఉండాలి. వీటన్నింటిని రెండు వారాలలోనే చెల్లించాలని యజమాన్యాలు ఒత్తిడి తెస్తుంటారు. జూన్? నెలలో వర్షాలు ప్రారంభమవుతాయి. వర్షాలతో పాటుగా పిల్లల నుంచి పెద్దల వరకు జలుబు, దగ్గు, జ్వరాలు వస్తాయి. అవి ఒకరి నుంచి అందరికి వ్యాపిస్తుంటాయి. నిజామాబాద్ జిల్లాలో ప్రతి సంవత్సరం 3 లక్షల మంది సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్పిటల్? ఖర్చులు, మెడిసిన్? చాలా అవసరమవుతున్నాయి. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి కేంద్రం లాంటిది. జిల్లాలోని 2.95 లక్షల మంది రైతులు వ్యవసాయం చేస్తుంటారు. వీరు విత్తనాలు, ఎరువుల సేకరణ కోసం ఎక్కువగా అప్పులు చేస్తుంటారు. ఈ ఏడాదైనా పంటలు బాగా పండుతాయని కలలుకంటారు. అప్పుల గురించి ఆలోచించరు. కానీ చివరికి అవే మిగులుతాయని గ్రహించరు.

**ఈ ఆర్థిక ప్రణాళికలు పాటించండి**

రానున్న ఖర్చులను ముందుగానే గుర్తించాలి. అనవసర ఖర్చుల జోలికి వెళ్లకపోవడం మంచిది. పిల్లల స్కూల్? ఫీజులు, హౌస్? రెంట్, నిత్యావసర ఖర్చుల కోసం నగదును ఎప్పటికప్పుడు జమ చేస్తుండాలి. ఇలా చేయడం ద్వారా ఒత్తిడిపడదు. అలా కావాల్సిన మొత్తన్ని సిద్ధం చేసుకోవాలి. ఇంకా పాత పుస్తకాలు కొనుక్కోవడం వల్ల అనవసర ఖర్చులు తగ్గుతాయి. కొత్త దుస్తులు కొనడం, శుభకార్యాలు, పర్యాటక ప్రాంతాలు, విలాస వస్తువులను వాయిదా వేసుకోవడం, పర్యాటక ప్రాంతాల సందర్శనలను వాయిదా వేసుకోవాలి.

**ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు దూరంగా ఉండాలి**

రైతులు విత్తనాలు, ఎరువులు, సాగు చేయడానికి అవసరమయ్యే ఖర్చుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించవద్దు. అప్పుల ఊబిలో చిక్కుకోవద్దు. బ్యాంకు రుణాలు, బంగారం తాకట్టు రుణాలు తీసుకోవడం ద్వారా వడ్డీ భారం తగ్గుతుంది. అలాగే నకిలీ విత్తనాల బారినపడొద్దు. పెట్టుబడి వ్యయం తగ్గించుకోవడానికి అనుభవజ్ఞులైనవారి సలహాలు, సూచనలు పాటించడం మంచిది. హెల్త్ పాలసీలు అత్యవసర ఖర్చుల భారాన్ని తగ్గిస్తాయి. పాలసీలు ఉన్నా, ఇతర ఖర్చులకు అత్యవసర వైద్య ఖర్చుల కింద ప్రతి నెల సంపాదనలో పది శాతం వరకు సిద్ధంగా ఉంచుకోవాలి. అపుడు ఎలాంటి ఆందోళన ఉండదు.



# పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి


- చైర్పర్సన్ గుడిసెల సంధ్యారాణి

**టీ మీడియా, జూన్ 4, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 01,02,15వ వార్డుల్లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమాల్లో పుర చైర్పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి, కమిషనర్ మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు.అలాగే వార్డుల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రతి వినతి పత్రాన్ని పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చైర్పర్సన్ అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత,కౌన్సిలర్స్ కౌడగొని సాంబయ్య,పుల్లూరి తిరుమల,అర్నె సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మళ్లీ నీట్ ఎగ్జామ్ రాసే ధైర్యం లేదంటూ

- విద్యార్థిని ఆత్మహత్య

**టీ మీడియా, జూన్ 4, ఢిల్లీ బ్యూరో :**



ఎంతో ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షా పేపర్ లీక్ కావడంతో పలువురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో విద్యార్థిని కూడా ప్రాణాలు తీసుకుంది. ఎంతో కష్టపడి పరీక్ష రాస్తే, లీక్ కారణంగా అది రద్దు అయితే.. మళ్లీ పరీక్ష రాయాల్సి వస్తుందనే ఒత్తిడితో మధ్యప్రదేశ్‌కి చెందిన ఆకాంక్ష అనే 18 ఏళ్ల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ.. 'ఆకాంక్ష డాక్టర్ అయ్యి, దేశానికి, సమాజానికి సేవ చేయాలనుకుంది. ఆకాంక్ష తండ్రి ఒక రైతు. తన కూతురు డాక్టర్ కావాలనే కలను నెరవేర్చడానికి, ఆయన కిసాన్ క్రెడిట్ కార్డ్ మీద రూ.3 లక్షల రుణం తీసుకున్నారు. అంతేకాదు, తన కూతురు అక్కడ కోచింగ్‌కు వెళ్లడం కోసం నాగ్‌పూర్‌లో వంటవాడిగా కూడా పనిచేశారు.ఒక తండ్రిగా ఆయన చేయగలిగినదంతా చేశారు. ఆ తర్వాత నీట్ పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దయింది. ఆ అనిశ్చితిలోనే ఆకాంక్ష మనల్ని శాశ్వతంగా విడిచి వెళ్లిపోయింది. ఆకాంక్ష మరణం ఆత్మహత్య కాదు, అది మోదీజీ హయాంలోని అవినీతిమయమైన, విచ్ఛిన్నమైన వ్యవస్థ పర్యవసానం. ఇక ధర్మేంద్ర ప్రధాన్ జీ విషయానికొస్తే? ఆయన ఈనాటికీ అదే కుర్చీలో ఉన్నారు. అదే కమిటీ. అవే బదిలీలు. అవే విచారణలు. సంస్కరణలు లేవు, న్యాయం లేదు. మోదీ జీ.. అధికారం శాశ్వతం కాదు. అది వస్తూ పోతూ ఉంటుంది. కానీ మీరు 12 ఏళ్లలో విద్యా వ్యవస్థను ఎంతగా నాశనం చేశారంటే, భారతదేశంలోని యువతరం మొత్తం దాని మూల్యం చెల్లిస్తోంది.' అని తీవ్రంగా విమర్శించారు.

**కన్నీళ్లు పెట్టిస్తున్న సూసైడ్ నోట్..**

మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లా మగనియా గ్రామానికి చెందిన ఆకాంక్ష నాగ్‌పూర్‌లోని ఒక కోచింగ్ సెంటర్‌లో నీట్ పరీక్షకు కోచింగ్ తీసుకుంది. మే 3న నీట్ పరీక్ష రాసింది. 650 మార్కులు వస్తాయని ధీమాగా ఉంది. కానీ పేపర్ లీక్‌తో నీట్ పరీక్షను రద్దు కావడంతో మే 20న తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే ఆలస్యంగా ఆమె చేతిరాతతో ఉన్న సూసైడ్ నోట్ తాజాగా బయటపడింది.

అమ్మా నాన్నా.. మీరు నా మీద ఎంతో నమ్మకం ఉంచారు. నేను డాక్టర్ అవుతానని ఆశించారు. కానీ మళ్లీ నీట్ పరీక్ష రాసే ధైర్యం నాకు లేదు. మొదటిసారి పరీక్షలో నాకు మంచి మార్కులు వచ్చేవి. కానీ ఇప్పుడు మళ్లీ అంత మంచి మార్కులు వస్తాయన్న నమ్మకం లేదు. నన్ను క్షమించండి, నేను అంతా పాడు చేశాను' అని ఆకాంక్ష తన చావుకి కారణాన్ని తెలిపింది. ఆకాంక్ష తండ్రి కృష్ణ కుమార్ చౌబే వ్యవసాయ కూలీ. కూతురు చదువు కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా సుమారు రూ.3 లక్షల అప్పు తీసుకున్నారు. కోచింగ్ ఖర్చులు భరించడానికి నాగ్‌పూర్‌లో వంటవాడిగా పని చేశారు. బంధువుల నుంచి కూడా ఆర్థిక సహాయం కూడా తీసుకున్నారు. ఒక తండ్రిగా తన కూతురి భవిష్యత్తు కోసం ఇంత చేసినా సిస్టమ్ విఫలం అవ్వడంతో ఆ తండ్రికి కడుపు కోతే మిగిలింది. కాగా పేపర్ లీక్ తర్వాత ఆకాంక్ష తినడం మానేసి, మాట్లాడడం తగ్గించి తీవ్ర ఆందోళనలో ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ధర్మశాస్త్ర పరిరక్షణకు కట్టుబడి ఉంటాం

**టీ మీడియా, జూన్ 4, వనపర్తి బ్యూరో :**




అయ్యప్ప స్వామి ఆలయంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ ఆలయ శాశ్వత సభ్యత్వం స్వీకరణసందర్భంగా పాల్గొన్న ఐక్యవేదిక నాయకులు.గురువారం ఉదయం రాజనగరం దగ్గర ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం సందర్శించి ఇక్కడ ఉన్న మిత్రులు చందు స్వామి, అనిల్ స్వామి, కృష్ణ సాగర్ స్వామి సూచన మేరకు ఆలయ పూజారికి, అధ్యక్షుడు ముత్తు స్వామికి 20116/- రూపాయలు ఇచ్చి ఆలయ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం జరిగింది. వనపర్తికి పడమటి భాగంలో ఉన్న ఈ ఆలయ అభివృద్ధికి మిత్రుల సహకారం తీసుకుంటామని ఇక్కడ జరిగే అభివృద్ధికి మేము కూడా పాల్గొంటామని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు కొత్త గుల్ల శంకర్ టిడిపి, రాజనగరం రవి బిజెపి, శివకుమార్ బిఆర్ఎస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

- వడగాలులు, వర్షాల హెచ్చరిక

**టీ మీడియా, జూన్ 4, అమరావతి బ్యూరో :**



ఉదయం పూట ఎండ తీవ్రతకు బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. సాయంత్రం కాగానే ఎప్పుడు వర్షం పడుతుందో, ఎప్పుడు పిడుగు పడుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. గురువారం నాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గురువారం నాడు 46 మండలాల్లో తీవ్ర వడగాలులు, 79 మండలాల్లో సాధారణ వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే శుక్రవారం నాడు 85 మండలాల్లో తీవ్ర వడగాలులు, 67 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

**నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాలు**

బుధవారం రాష్ట్రంలో నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాలిలా ఉన్నాయి. నందనమారెల్ల (మార్కాపురం జిల్లా)లో 44.5 డిగ్రీలు; పిట్టలవానిపాలెం (బాపట్ల జిల్లా), గూడూరు (నెల్లూరు జిల్లా)లో 44 డిగ్రీలు; పెదపారుపూడి (కృష్ణా జిల్లా), అమరావతి (పల్నాడు జిల్లా)లో 43.4 డిగ్రీలు; తణుకు (పశ్చిమ గోదావరి జిల్లా)లో 43.3 డిగ్రీలు; కంచికచర్ల లో 43.2 డిగ్రీలు; రాయపూడి (గుంటూరు జిల్లా)లో 43 డిగ్రీలు; చీమకుర్తి (ప్రకాశం జిల్లా)లో 42.7 డిగ్రీలు; బోనుపల్లె (తిరుపతి జిల్లా)లో 42.4 డిగ్రీలు; రాజాం (విజయనగరం జిల్లా)లో 42.3 డిగ్రీలు; కలపర్రు (ఏలూరు జిల్లా)లో 42 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో, గురువారం నాడు పార్వతీపురం మన్యం, అల్లూరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని అక్కడక్కడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇతర జిల్లాల్లో కూడా అక్కడక్కడ ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

**ఆసుపత్రిలోకి నీరు చేరి రోగులకు తీవ్ర ఇబ్బందులు**

బుధవారం రాత్రి ధర్మవరంలో కురిసిన భారీ వర్షం కారణంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోకి వరద నీరు చేరింది. ప్రధాన రహదారి నుంచి ఆసుపత్రి ప్రవేశ ద్వారం గుండా వర్షపు నీరు ప్రవహించి, అత్యవసర విభాగం , రక్తనిధి కేంద్రానికి వెళ్లే దారిని వరద ముంచెత్తింది. రాత్రంతా వైద్య సిబ్బంది రోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణలో కేవలం పది నెలల క్రితమే కాంక్రీటు రహదారిని నిర్మించారు. అయితే ఆ రహదారిని ఎత్తులో నిర్మించడం వల్ల నీరు ఆసుపత్రి భవనంలోకి ప్రవహించింది. గురువారం ఉదయం సిబ్బంది నీటిని బయటకు తోడివేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, మంత్రి కార్యాలయ బాధ్యులు హరీష్ బాబు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

# ఉత్తరాఖండ్‌లో పాక్ కుట్రలు

- సోషల్ మీడియా ద్వారా ఉగ్ర నెట్‌వర్క్ ఏర్పాటుకు యత్నాలు!

**టీ మీడియా, జూన్ 4, ఢిల్లీ బ్యూరో :**



ఉత్తరాఖండ్‌లో సోషల్ మీడియాను వేదికగా చేసుకుని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలు, పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ ప్రయత్నాలు చేస్తున్నట్లు భద్రతా సంస్థలు గుర్తించాయి. గత రెండు నెలల్లో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్ పోలీసులు నిర్వహించిన వేర్వేరు ఆపరేషన్లలో ఐదుగురు అనుమానితులను అరెస్టు చేయగా, వారిలో పలువురికి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి.

**సోషల్ మీడియా ద్వారా యువతను ప్రభావితం**

ఉత్తరాఖండ్ పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలు, ఐఎస్ఐ ఏజెంట్లు సోషల్ మీడియా ద్వారా యువతను ప్రభావితం చేసి రాష్ట్రంలో తమ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టింది. ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు సైబర్ కమాండోలను రంగంలోకి దించింది.ఈ క్రమంలో ఇటీవల ఉత్తరప్రదేశ్ ఎస్‌టీఎఫ్ సహారన్‌పూర్ జిల్లాలో నలుగురు అనుమానితులను అరెస్టు చేసింది. వీరు పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ల కోసం భారత్‌లో స్లీపర్ సెల్‌లుగా పనిచేస్తున్నారనే ఆరోపణలు వెలువడ్డాయి. అరెస్టైన వారిలో ఒకరు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ జిల్లాకు చెందిన వ్యక్తిగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

**పాకిస్థాన్‌లోని వ్యక్తుల సూచనల మేరకు కార్యకలాపాలు**

ఇదిలా ఉండగా, హరిద్వార్ జిల్లా రూర్కీలో నివసిస్తున్న ఓ మహిళా ఉపాధ్యాయురాలి ఇంటిపై జమ్ముకశ్మీర్ పోలీసులు దాడులు నిర్వహించారు. అయితే, విచారణలో ఆమెకు కూడా పాకిస్థాన్‌లో ఉన్న కొందరితో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని వ్యక్తుల సూచనల మేరకు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, వివిధ మార్గాల ద్వారా నిధులను బదిలీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ కేసులో మహిళను అరెస్టు చేసి తదుపరి విచారణ కోసం జమ్ముకశ్మీర్‌కు తరలించారు.అయితే, ఈ ఘటనల అనంతరం ఉత్తరాఖండ్ పోలీసులు, ఎస్‌టీఎఫ్ అప్రమత్తమయ్యాయి. తమదైన స్థాయిలో దర్యాప్తు ముమ్మరం చేశాయి. అనుమానితులు పాకిస్థాన్ మద్దతు ఉన్న ఉగ్రవాద సంస్థలు, విదేశీ హ్యాండ్లర్లతో సంప్రదింపులు కొనసాగించినట్లు గుర్తించాయి. అరెస్టైన వ్యక్తులు ఇన్‌స్టాగ్రామ్, వీడియో కాల్స్, ఇతర సోషల్ మీడియా అప్లికేషన్ల ద్వారా సరిహద్దు అవతల ఉన్న వ్యక్తులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించారని తెలిసింది.

**గోడలపై "తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్" పేరు**

మరోవైపు, డెహ్రాడూన్?లో అరెస్టైన విక్రాంత్ అనే అనుమానితుడు నగరంలోని గోడలపై "తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్" పేరును రాస్తూ ప్రచారం నిర్వహించినట్లు కూడా దర్యాప్తులో బయటపడింది. అతనితో సంబంధాలు కొనసాగించిన మిగతా వ్యక్తులు ఎవరన్న విషయంపై అధికారులు విచారిస్తున్నారు. అలాగే, ఈ నెట్‌వర్క్ ఎంత మేర విస్తరించి ఉందనే అంశంపై లోతుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో భద్రతా సంస్థలు ప్రస్తుతం సోషల్ మీడియా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాయి. ఉత్తరాఖండ్‌లోని మరికొందరు యువకుల కదలికలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను సైతం పరిశీలిస్తున్నారు.మరోవైపు, ఈ విషయంపై ఉత్తరాఖండ్ ఎస్‌టీఎఫ్ ఎస్ఎస్‌పీ అజయ్ సింగ్ మాట్లాడారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక కార్యకలాపాలు పెరిగాయన్నారు. యువతను తప్పుదోవ పట్టించి వివిధ రకాల తీవ్రవాద భావజాలాల వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. దర్యాప్తులో ఐఎస్ఐకు సంబంధించిన ఓ మాడ్యూల్ బయటపడిందని, సోషల్ మీడియా ద్వారా యువతను కలుపుకునే ప్రయత్నాలు జరిగినట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇక, కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కూడా అనుమానాస్పదంగా జరిగినట్లు విచారణలో వెల్లడైందని అధికారులు చెబుతున్నారు. విదేశాల్లో ఉన్న హ్యాండ్లర్లు సులభంగా పర్యవేక్షించగల ప్రదేశాల్లో కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు సమాచారం. అలాగే సోషల్ మీడియా ద్వారా సరిహద్దులు దాటి జరిగే కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నిఘాను మరింత బలోపేతం చేసినట్లు ఎస్‌టీఎఫ్ వెల్లడించింది.

# మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుకు 14 రోజుల రిమాండ్

- చంచల్‌గూడ జైలుకు తరలింపు

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**



ఫోన్? అక్రమ ట్యాపింగ్? కేసులో కీలక నిందితుడు ప్రస్తుతం సస్పెన్షన్?లో ఉన్న అదనపు ఎస్పీ నాయిని భుజంగరావు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు చిక్కాడు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ బృందాలు బుధవారం తెల్లవారుజామునే హైదరాబాద్? మియాపూర్? హఫీజ్?పేట సాయిరాం టవర్స్?లోని ఆయన నివాసంలో సోదాలు నిర్వహించాయి. వనస్థలిపురం ప్రశాంతనగర్?లో ఆయనకు చెందిన మరో ఇంటితోపాటు సూర్యాపేట, సంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని ఆయన బంధువులు, బినామీల ఇళ్లలో 15 చోట్ల ఏకకాలంలో సోదాలు జరిగాయి. ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున ఆస్తులను గుర్తించారు. హఫీజ్?పేటలోని ఫ్లాట్?లో 29 మద్యం సీసాలు ఉండటంతో ఎక్సైజ్? అధికారులకు సమాచారం అందించారు.తాజాగా భుజంగరావును ఏసీబీ ప్రత్యేక కోర్టులో అధికారులు హాజరుపరుచగా, కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**రెండేళ్ల క్రితమే అరెస్ట్? - బెయిల్?పై విడుదల**

ఫోన్? అక్రమ ట్యాపింగ్? కేసులో భుజంగరావు సుమారు రెండు సంవత్సరాల క్రితమే అరెస్టయి, బెయిలుపై విడుదలయ్యారు. ఇన్ని రోజుల తర్వాత ఏసీబీ సోదాలు జరగడం, సుమారు రూ.5.92 కోట్ల విలువైన చర, స్థిరాస్తుల్ని గుర్తించడం గమనార్హం. అది బహిరంగ మార్కెట్?లో ఆస్తుల విలువ 10 నుంచి 20 రెట్లు అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. సదరు ఆస్తులకు లెక్కలు చూపడంలో భుజంగరావు విఫలం కావడంతో ఆయన్ను అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. తుంగతుర్తిలో భుజంగరావు మామ ఇంట్లోనూ తనిఖీలు నిర్వహించేందుకు బృందాలు వెళ్లాయని, అక్కడ ఆ ఇంటికి తాళం వేసి ఉండటంతో వెనుదిరిగారు.

**గుర్తించిన ఆస్తుల వివరాలు**

నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో 27.29 ఎకరాల వ్యవసాయ భూములు,హైదరాబాద్?లో 5 ఓపెన్? ప్లాట్లు,దాదాపు రూ.3.83 లక్షల నగదు,హైదరాబాద్?లో రెండు ఇళ్లు, హైదరాబాద్?లో ఒక వాణిజ్య భవనం,కిలో బంగారు ఆభరణాలు,బ్యాంకు అకౌంట్?లో రూ.8 లక్షలు,మారుతి స్విఫ్ట్?, కియా సెల్టోస్? కార్లు.

**ఎస్సైగా తొలి పోస్టింగ్ తర్వాత**

సూర్యాపేట జిల్లా నూతన్?కల్? మండలం మిర్యాల గ్రామానికి చెందిన భుజంగరావు వ్యవసాయ కుటుంబం. 1991 బ్యాచ్? ఎస్సైగా ఎంపికై పోలీస్? శాఖలో ప్రవేశించిన ఆయన మొట్ట మొదట శామీర్?పేటలో ఎస్సైగా మూడేళ్ల వరకు పనిచేశాడు. అనంతరం రెండేళ్లు మల్కాజిగిరిలో తర్వాత మూడు సంవత్సరాలు నాచారంలో మరో మూడేళ్లు వనస్థలిపురంలో ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించారు. 2005లో ఇన్?స్పెక్టర్?గా పదోన్నతి పొందాడు. అనంతరం సైబరాబాద్? స్పెషల్? బ్రాంచ్?లో పనిచేసి తర్వాత మాదాపూర్? ఎస్?హెచ్?వోగా నియమితులయ్యారు. 2011-14 కాలంలో ట్రాన్స్?కో విజిలెన్స్? విభాగంలో డిప్యూటేషన్?పై పనిచేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి స్పెషల్? ఇంటెలిజెన్స్? బ్రాంచ్? డీఎస్పీగా బదిలీ అయ్యారు.

**ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా**

బీఆర్?ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భుజంగరావు కూకట్?పల్లి ఏసీపీగా పోస్టింగ్? దక్కించుకున్నారు. అక్కడ ఉండగానే నయీం ఎన్?కౌంటర్?పై దర్యాప్తు అధికారిగా ఆయన్ను నియమించారు. నిజామాబాద్? డిచ్?పల్లిలో నమోదైన బెదిరింపుల కేసు ఆధారంగా జరిగిన గాలింపుల క్రమంలో ఈ ఎన్?కౌంటర్? జరిగింది. విచారణ నివేదికను న్యాయస్థానంలో సమర్పించిన అనంతరం భువనగిరి ఏసీపీగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న సమయంలోనే అదనపు ఎస్పీగా పదోన్నతి రావడంతో ఇంటెలిజెన్స్?కు బదిలీ చేశారు. ఈ క్రమంలో అక్కడ ఉంటూనే ఫోన్? అక్రమ ట్యాపింగ్? బృందంలో ఆయన కూడా కీలకంగా వ్యవహరించారు.

**రెండేళ్ల నుంచి సస్పెన్షన్? కొనసాగింపు**

మరోవైపు ఫోన్లను గుట్టుగా వినడం ద్వారా లభించిన సమాచారంతో పలువురిని బెదిరించి డబ్బుల వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్? సర్కారు కొలువుదీరిన తర్వాత అతన్ని భూపాలపల్లి అదనపు ఎస్పీగా బదిలీ చేశారు. ఆ సమయంలోనే ఫోన్? అక్రమ ట్యాపింగ్? కేసు నమోదు కావడంతో 2024 మార్చి 23వ తేదీన భుజంగరావుని సస్పెండ్? చేసింది. ఇప్పటికీ ఇంకా సస్పెన్షన్? కొనసాగుతోంది. జులై నెలలో ఆయన పదవీ విరమణ చేయనున్న ఈ క్రమంలోనే తాజాగా ఏసీబీ సోదాలు జరగడం, ఆయన అరెస్టు కావడం విశేషం.

# రాష్ట్రంలో చెత్త సేకరణకు ఇకపై కొత్త విధానం

- నాలుగు బిన్‌లలో చెత్త సేకరణ ఏర్పాట్లు

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**



సాధారణంగా వంటింట్లో నిత్యం ఎంతో కొంత చెత్త జమ అవుతూనే ఉంటుంది. అలాగే బయటి నుంచి తెచ్చుకునే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు కూడా ఉంటాయి. వీటన్నింటిని కలిపి ఒకే చెత్తబుట్టలో వేస్తుంటాం. దీంతో వాటి నుంచి దుర్వాసన వస్తుంది. ఆరోగ్యానికి హాని కలుగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వాహణ-2026 అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో చెత్తను రకాలుగా విభజించి వేరు చేసేలా ప్రణాళికలు రూపొందంచారు.

**రాష్ట్రప్రభుత్వం అమలులోకి**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ-2026 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చేందుకు పూనుకుంది. దీని కోసం రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఇంటింటికీ నాలుగు డస్ట్? బిన్?లను అందించేలా ఏర్పాటు చేసింది. ఆ విధానం ప్రకారం అపార్ట్?మెంట్లు, ఆయా ఇళ్ల వద్ద వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరుచేసి పంచాయతీ, పురపాలక పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాల్సి ఉంటుంది.

**అవగాహన కల్పించేందుకు కార్యాచరణ**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త విధానాన్ని ఏప్రిల్? నుంచి అమలులోకి తీసుకురావాలని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పురపాలక, గ్రామీణాభివృద్ధి శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ గురువారం నుంచే 'చెత్త వేరు చేస్తే-ఆరోగ్యం, పర్యావరణం సురక్షితం', మన ఊరు-మన బాధ్యత-మన భవిష్యత్తు' పేరిట గ్రామసభలు నిర్వహించి కొత్త విధానంపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది.

**జూన్ 7 నుంచి అధికారికంగా ప్రారంభం**

ఈ విధానాన్ని ఈ నెల 7న పురపాలకశాఖ అధికారికంగా ప్రారంభించనుంది. దీంట్లో భాగంగా ప్రతి ఇంటికీ నాలుగు బిన్?లను పంపిణీ చేయనుంది. వీటిలో ఆకుపచ్చ బిన్?, నీలం బిన్?, ఎరుపు బిన్?, నలుపు బిన్? కలర్లు ఉన్నాయి. అయితే ఈ నాలుగు బిన్?లలో వేరు వేరు చెత్తను సేకరించేలా ఏర్పాటు చేశారు.

ఆకుపచ్చ బిన్? : దీనిని కేవలం తడి చెత్తను సేకరించటానికి మాత్రమే వాడతారు. దీంట్లో వంటింటి వ్యర్థాలు, కూరగాయల తొక్కలు, ఆహారం, పూలు, టీ, కాఫీ పొడులు వంటివి వేస్తారు. వీటిని కంపోస్ట్?, బయోగ్యాస్? తయారు చేయటానికి ఉపయోగిస్తారు.

నీలం బిన్? : ఈ బిన్?ను పొడి చెత్తను సేకరించడానికి వాడతారు. దీంట్లో ప్లాస్టిక్?, కాగితం, గాజు, లోహ పదార్థాలను వేస్తారు. వీటిని రీస్లైకింగ్? కోసం పంపిస్తారు.

ఎరుపు బిన్? : వీటిని శానిటరీ ప్యాడ్లు, డైపర్లు, వైద్య చికిత్సకు వాడిన వస్తువులను సేకరిస్తారు. ఆ తర్వాత వీటిని పేపర్?తో కప్పి బిన్?లో వేయాలి. వీటిని సురక్షితంగా నాశనం చేస్తారు.

ప్రభుత్వం తెలిపినట్టుగా ఈ నాలుగు బుట్టలను తప్పనిసరిగా వాడాలి. అలాగే వీటిని ఇంటి వద్ద మాత్రమే వేరు చేయాలి. అలా వేరు చేసిన చెత్తనే సిబ్బంది తీసుకుంటారు. ఈ ప్రక్రియ తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారు. దీని ద్వారా పర్యావరణానికి మేలు కలుగుతుందంటూ అవగాహన కల్పిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలను పాటించకుండా ఉంటే వారికి జరిమానా వేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.



# ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం

**టీ మీడియా, జూన్ 4, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన భాగంగా గురువారం 21 వ వార్డు హరిజనవాడ కర్రెమ్మ గుడి దగ్గర ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డిని 21 వ వార్డు నాయకులు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ఎమ్మెల్యేకి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూళతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్,పోలీస్ అధికారులు, నియోజకవర్గ సమన్వయకర్త, మున్సిపల్ ఆర్ పి లు వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఫ్రాన్స్‌లో మోదీతో ట్రంప్ భేటీ..!



## జీ 7 సదస్సు వేదికగా ట్రేడ్ డీల్‌పై కీలక చర్చలు..

**టీ మీడియా, జూన్ 4, ఢిల్లీ బ్యూరో :** ఈ నెలలో ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక జీ 7 సదస్సు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హాజరవుతున్నట్లు స్వయంగా ప్రకటించడంతో భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన భేటీ అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఫ్రాన్స్ పర్యటనకు సంబంధించి డోనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ అకౌంట్‌లో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. జూన్ 14న వైట్ హౌస్ సౌత్ లాన్‌లో జరిగే యూఎఫ్‌సీ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైట్స్ ముగిసిన వెంటనే తాను ఫ్రాన్స్ బయలుదేరుతానని ప్రకటించారు. "అమెరికా చరిత్రలోనే అత్యంత వినోదాత్మకమైన రాత్రి కాబోతున్న ఖఖీజ ఫైట్స్ ముగిసిన వెంటనే నేను +7 సదస్సు కోసం ఫ్రాన్స్ వెళు_న్నాను. వైట్ హౌస్ చరిత్రలో గతంలో చిన్న స్థాయి ఫైట్స్ జరిగాయి కానీ ప్రపంచంలోనే అత్యుత్తమ ఛాంపియన్లు తలపడే ఇలాంటి భారీ ఈవెంట్‌ను పీపుల్స్ హౌస్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి" అని ట్రంప్ పేర్కొన్నారు.

### భారత సహకారం కీలకం

ఫ్రాన్స్‌లోని ఎవియాన్ లే బైన్స్ నగరంలో జూన్ 15 నుండి 17 వరకు +7 సదస్సు జరగనుంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు ప్రారంభమైన తర్వాత ప్రపంచ దేశాల అధినేతలతో ట్రంప్ ముఖాముఖి చర్చలు జరపడానికి ఈ సదస్సు వేదిక కానుంది. ఈ సదస్సుకు భారత్‌ను భాగస్వామ్య దేశంగా ఫ్రాన్స్ ఆహ్వానించింది. ఇటీవల భారత విదేశాంగ మంత్రి జైశంకర్, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్‌ల మధ్య జరిగిన సమావేశంలో ప్రధాని మోదీ భాగస్వామ్యాన్ని ఫ్రాన్స్ ధృవీకరించింది. అయితే ఈ పర్యటనపై భారత ప్రభుత్వం నుండి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. "ఎవియాన్ సదస్సులో ప్రధాని మోదీ భాగస్వామ్యాన్ని ధృవీకరించడాన్ని స్వాగతిస్తున్నాం. స్థూల ఆర్థిక అసమతుల్యతలు, అంతర్జాతీయ భాగస్వామ్యంపై భారత్ అందించే సహకారం కీలకమైనది" అని ఫ్రాన్స్ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

### ఇరు దేశాల సంబంధాలు బలోపేతం..!

గత ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా వీరిద్దరూ చివరిసారిగా కలుసుకున్నారు. ఆ తర్వాత ట్రంప్ విధించిన టారిఫ్‌లు, ఇరు దేశాల మధ్య ట్రేడ్ డీల్ పెండింగ్‌లో పడటం, రష్యా నుండి భారత్ ముడి చమురు కొనుగోలు చేయడంపై వాషింగ్టన్ విమర్శలు గుప్పించడంతో భారత్–అమెరికా సంబంధాల్లో కొంత స్తబ్దత నెలకొంది. మోదీ, ట్రంప్ ఫోన్ ద్వారా టచ్‌లో ఉన్నప్పటికీ, ముఖాముఖి భేటీ మాత్రం జరగలేదు. ప్రస్తుతం అనిశ్చితిలో ఉన్న వాణిజ్య ఒప్పందాలపై ఈ భేటీ ద్వారా ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. "ట్రంప్ విధించిన టారిఫ్‌లను కోర్టులు కొట్టివేయడంతో ఆయన ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తున్నారు. ఈ తరుణంలో మోదీ ట్రంప్ మధ్య జరిగే సమావేశం ఇరు దేశాల పరస్పర అవగాహనను పెంచడానికి, సంబంధాలను మళ్లీ బలోపేతం చేయడానికి ఎంతగానో దోహదపడుతుంది" అని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణుడు రాబిందర్ సచ్‌దేవ్ విశ్లేషించారు.



# అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు

- **ఎమర్జెన్సీ ఎగ్జిట్, వెంటిలేషన్ లేదట**


**టీ మీడియా, జూన్ 4,ఢిల్లీ బ్యూరో:** ఢిల్లీ మాలవీయ నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదం దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. మంటలు చెలరేగినప్పుడు భవనం పైకప్పు మార్గం మూసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణంగానే లోపల ఉన్నవారు ప్రాణాలతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఇంకా అనేక లోపాలను కూడా అధికారులు గుర్తించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఘటన జరిగిన తర్వాత పోలీసులు గెస్ట్ హౌస్‌లోని గదుల్లో సోదాలు నిర్వహించి దాదాపు 50 నుంచి 60 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో సుమారు 30 పాస్‌పోర్ట్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

### ఊపిరాడకపోవడం వల్లే మరణాలు

ఇదిలా ఉండగా, దర్యాప్తు సమయంలో భవనం భద్రతా, మౌలిక సదుపాయాల్లో అనేక తీవ్రమైన లోపాలను కూడా అధికారులు గుర్తించారు. భవనం కిటికీలు, గ్లాసులు పూర్తిగా మూసివేసి ఉన్నాయని, ఫలితంగా పొగ బయటకు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకుండా పోయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అగ్నిప్రమాదంలో భవనంలోని మూడో అంతస్తు, బేస్‌మెంట్‌లో ఉన్నవారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. దట్టమైన పొగ వల్ల ఊపిరి ఆడకనే అత్యధిక మరణాలు సంభవించినట్లు పేర్కొన్నారు. ఆ భవనంలో సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు లేవని, ఎమర్జెన్సీ ఎగ్జిట్? గేటు కూడా లేదని దర్యాప్తులో వెల్లడైంది. ఈ లోపాల కారణంగా పొగ భవనం అంతటా వేగంగా వ్యాపించిందని, తరలింపు ప్రయత్నాలకు తీవ్ర ఆటంకం కలిగించిందని పేర్కొంది. మంటలను అదుపులోకి తెచ్చిన తర్వాత కూడా గెస్ట్ హౌస్‌లోని గదులు అత్యంత వేడిగా ఉన్నాయని, ఇది మంటల తీవ్రతను సూచిస్తోందని తెలిపాయి. ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా భావిస్తున్న కేసర్ సింగ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

### చట్టవిరుద్ధంగా అదనపు అంతస్తులు

మరోవైపు ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేసిన ఢిల్లీ పోలీసులు మొత్తం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న హోటల్ మేనేజర్ జై మిశ్రాను పట్టుకునేందుకు 5 బృందాలు గాలిస్తుండగా మిగిలిన 5 బృందాలు ఇతర కోణాల్లో విచారణ జరుపుతున్నాయి. బుధవారం హోటల్ యజమాని లవ్‌కేశ్ శర్మ అరెస్టుకు ముందు దేశం విడిచి పారిపోకుండా ఆయనతో పాటు ఆయన భార్యపై ముందస్తు చర్యగా పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. మొదట 2 అంతస్తులతో మాత్రమే హోటల్ ప్రారంభించిన యజమాని, ఆ తర్వాత చట్టవిరుద్ధంగా అదనంగా మరో రెండున్నర అంతస్తులను నిర్మించినట్లు విచారణలో తేలింది.మరోవైపు ఇప్పటివరకు ఐదుగురు మృతులను గుర్తించారు దర్యాప్తు అధికారులు. మిగిలిన బాధితుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని తెలిపారు. వారిని గుర్తించేందుకు పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మృతుల శరీరాలపై తీవ్రమైన కాలిన గాయాలు లేవని చెప్పాయి. ఘటనా స్థలంలో లభ్యమైన పాస్‌పోర్టుల ఆధారంగా విదేశీయుల గుర్తింపు ప్రక్రియను చేపట్టారు. ఆ గెస్ట్ హౌస్‌లో బస చేస్తున్న విదేశీయుల్లో అధిక శాతం మంది వైద్య వీసాలపై భారతదేశానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ గెస్ట్ హౌస్‌లో ప్రతి నెలా సుమారు 80 మంది విదేశీయులు బస చేసేవారని తెలిపాయి. నిబంధనల ప్రకారం, విదేశీ అతిథుల కోసం సి–ఫారమ్‌లను క్రమం తప్పకుండా నింపి ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు సమర్పించేవారు. సమర్పించిన తర్వాత, విదేశీయుల వివరాలు ఢిల్లీ పోలీసు వ్యవస్థలో కూడా నమోదు చేస్తారు.



# 'నా కొత్త స్నేహితురాలు ఇదిగో'

- **ఎక్స్ వేదికగా పరిచయం చేసిన సీఎం చంద్రబాబు!**



**టీ మీడియా, జూన్ 4, అమరావతి బ్యూరో :** సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి చంద్రబాబు యాక్టివ్‌గా ఉంటుంటారు! రోజువారీ కార్యకలాపాలను పంచుకుంటుంటారు. కాకపోతే రోజూ పెట్టుబడులు, సమీక్షల గురించే పోస్టులు వస్తుంటాయి. అలాంటి చంద్రబాబు సోషల్ మీడియా ఖాతాలో "ఐ మేడ్ ఏ లిటిల్ ఫ్రెండ్ టుడే" అంటూ బుధవారం కనిపించిన ఓ పోస్ట్ అభిమానులు, నెటిజన్లను తెగ ఆకర్షించేసింది. ఆ పోస్ట్‌కు ఓ వీడియోను కూడా ట్యాగ్ చేశారు సీఎం. ఆ వీడియోలోని చిన్నారినే కొత్తఫ్రెండ్‌గా పరిచయం చేశారు. ఇప్పుడీ ఈ పోస్ట్ నెటిజన్ల కామెంట్లు , లైక్‌లతో చంద్రబాబు సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను షేక్ చేస్తున్నాయి.

వీడియోలో చంద్రబాబు ఆ పాపను ముద్దుచేయడం, ఆ చిన్నారి కూడా బోసినవ్వుతో ఆయణ్ని ఆప్యాయంగా చూడడం నెటిజన్లను ఆకట్టుకుంది. కొత్త ఫ్రెండ్స్‌కు కామెంట్లు, లైక్‌ల రూపంలో అభిమానులు ఆల్‌దిబెస్ట్ చెప్పేశారు. ఆంధ్రప్రదేశ్ మీ చేతుల్లో సంతోషంగా ఉందని, కల్లాకపటం తెలియని పాప చెప్తోందంటూ కొందరు కాంమెట్ చేశారు. ఇద్దరు పసిపిల్లలు కబుర్లు చెప్పుకుంటున్నట్టు ఉందని మరికొందరు సరదా కామెంట్స్ పెట్టారు. స్నేహానికి ఏజ్‌బార్ ఉండదంటే ఇదేనేమో అంటూ కొందరు చమత్కరించారు.సీఎం చంద్రబాబు బుధవారం గుంటూరు పర్యటన సందర్భంగా ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. తక్కెళ్లపాడులోని లలిత ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రికి, డాక్టర్ రాఘవశర్మ, డాక్టర్ విజయ కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాఘవశర్మ మనవరాలిని చంద్రబాబు ఎత్తుకుని ముద్దు చేశారు. ఆ తర్వాత వాళ్ల అమ్మ ఎత్తుకోవటానికి చేతులు చాపినా వెళ్లలేదు. చిరునవ్వులు చిందిస్తూ సీఎం వద్దే ఉండిపోయింది. దీంతో ముఖ్యమంత్రి ఆ పాప తీరుపై ముగ్ధులయ్యారు. ఎంతలా అంటే కార్యక్రమం అనంతరం 'నాకు ఇవాళ కొత్త స్నేహితురాలు దొరికిందని' చంద్రబాబు ఎక్స్? వేదికగా వీడియో పోస్ట్ చేశారు.అంతకుముందు చంద్రబాబు లలితా గ్రూప్ నూతనంగా నిర్మించిన 600 పడకల ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రిలోని ముఖ్యమైన విభాగాలను పరిశీలించారు. అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని పరిశీలించి పనితీరు, ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక వైద్యపరికరాలు, ఏఐ సాంకేతికత వినియోగం, ఆన్‌లైన్‌లో రోగుల హెల్త్ రికార్డులు వంటి అంశాలపై ఆరా తీశారు. 32 విభాగాల్లో ఒకేచోట వైద్యసేవలు అందించేలా హాస్పిటల్?ను నిర్మించిన యాజమాన్యాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. లలితా ఆసుపత్రి ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందాలని చంద్రబాబు ఆకాంక్షించారు.ఆరోగ్యవంతులైన ప్రజలు సంపన్నమైన దేశాన్ని నిర్మిస్తారని చంద్రబాబు పేర్కొన్నారు. రూ.వేల కోట్లు, ప్యాలెస్‌లు ఉన్నా ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదని స్పష్టంచేశారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ స్థాపనే లక్ష్యంగా రాష్ట్రంలో సంజీవని ప్రాజెక్టు తీసుకువచ్చామని చెప్పారు. డిజిటల్ ఆరోగ్యకార్డుల ద్వారా ప్రపంచంలోని విజ్ఞానాన్ని, మంచి విధానాలను తీసుకొచ్చి 42 పరీక్షలు ఇంటివద్దే చేసి అక్కడే వైద్యం అందించేలా సంజీవని పనిచేస్తుందన్నారు. ప్రివెంటివ్, ప్రెడిక్టివ్, క్యూరేటివ్ విధానానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు వివరించారు.మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని చంద్రబాబు తెలిపారు. ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే లాభం ఉండదన్నారు. ఆహారమే ఔషధం కావాలని చెప్పారు. వంటిల్లు మందుల దుకాణంలా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. మన తిండి, పరిసరాలు, ఆలోచించే విధానం, అలవాట్లు, వ్యాయామం ఆరోగ్యాన్ని పెంచుకునేందుకు ఉపయోగపడతాయని వివరించారు. ఏపీని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలనేది తన ఆశయమని వెల్లడించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ రావాలంటే అన్ని వర్గాలూ కలిసి పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# నీటి కుంటలో నలుగురు చిన్నారులు గల్లంతు

- **మృతదేహాల వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు**

**టీ మీడియా, జూన్ 4, ఒంగోలు :** ప్రకాశం జిల్లా ఒంగోలులో విషాదం నెలకొంది. ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెంలోని నీటి కుంటలో ఈతకు వెళ్లి గల్లంతైన నలుగురు చిన్నారులు గల్లతయ్యారు. దాదారు మూడున్నర గంటల గాలింపు చర్యల అనంతరం వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులు కరేటి అభిరామ్ (14), కరేటి సుశాంత్ (12), ఇల్లా దినేశ్ (10) చిన్ను(11). పోలీసులు, సహాయక సిబ్బంది, గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలు వెలికి తీశారు. మృతుల్లో అభిరామ్?, సుశాంత్? ఇద్దరూ అన్నదమ్ములు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం: ఒంగోలు మండలం చెరువుకొమ్ము పాలానికి చెందిన నలుగురు చిన్నారులు గ్రామ సమీపంలోని నీటి కుంటలో ఈతకు వెళ్లగా ఈ ఘటన జరిగింది. నీటి కుంటలో ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు గల్లంతైనట్టు స్థానికులు గుర్తించారు. చిన్నారుల దుస్తులు, చెప్పులు నీటి కుంట ఒడ్డున ఉండటంతో ఈతకు వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో నీటి కుంటలో గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నారులు కుంటలో గల్లంతవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు.




గోదావరిలో ఐదుగురు విద్యార్థులు గల్లంతు - 3 మృతదేహాలు లభ్యం

శోకసంద్రంలో తల్లిదండ్రులు: నిన్నటి వరకూ తమతో అల్లరి చేస్తూ ఆనందంగా గడిపిన పిల్లల్ని ఇకపై వాళ్లెప్పుడూ చూడలేమని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు చిన్నారుల తల్లితండ్రులు. వారిని చూసిన వాళ్లంతా భావోద్వేగానికి గురయ్యారు. చిన్నారుల మృతితో ఊరంతా విషాదఛాయల అలుముకున్నాయి. కలెక్టర్?లో మాట్లాడిన మంత్రి: చిన్నారుల గల్లంతుపై మంత్రి డీఎస్‌బీవీ స్వామి కలెక్టర్, ఎస్పీతో మాట్లాడారు. నీటికుంటలో గాలింపు చర్యలు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టారు.

# ఢిల్లీ హోటల్ అగ్నిప్రమాదంలో


- **ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతి**



**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :** దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లోగల ఓ రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం భారీ స్థాయిలో మంటలు చెలరేగి 21 మంది మరణించగా పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మరణించడం తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే..గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్ ఢిల్లీలోని మాక్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించడానికి ఢిల్లీకి వచ్చారు. అతనితో పాటు అతని భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వర్య మరో నలుగురు బంధువులు కూడా వచ్చారు.అగ్నిప్రమాదం జరిగిన ఫ్లోరిష్ స్టే బెడ్–అండ్–బ్రేక్‌ఫాస్ట్‌లోనే వివేక్ రెండు గదులను బుక్ చేసుకున్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఆ బృందం హోటల్ రెస్టారెంట్‌లో అల్పాహారం తీసుకుంటోంది. ఈ అగ్నిప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది మరణించారు. వివేక్ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి వివేక్ అగర్వాల్ తండ్రి రాధే శ్యామ్ అగర్వాల్(80). కుటుంబంలోని ఎనిమిది మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా, డీఎన్‌ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు తెలిపారు.కాగా, దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లోగల ఓ రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం భారీ స్థాయిలో మంటలు చెలరేగి 21 మంది మరణించగా పలువురు గాయపడ్డారు. ఒకే ప్రవేశ, నిష్క్రమణ మార్గమున్న ఫ్లరిష్ బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్లో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో విదేశీయులే ఎక్కువగా ఉన్నారు. ప్రమాదం నుంచి పలువురిని కాపాడినప్పటికీ మరికొందరు మంటల్లో చిక్కుకుని ఉంటారని తెలుస్తున్నది. స్థానికులు రోడ్డుపై పరుపులు పరచడంతో భవనంలోని మూడవ అంతస్తులో చిక్కుకున్న పలువురు వ్యక్తులు పైనుంచి కిందికి దూకారు.

ఓ మహిళ తన చంటిబిడ్డను పట్టుకుని 3వ అంతస్తు నుంచి కిందకు దూకగా ఆమెకు కాలు విరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డీఎఫ్ఎస్‌తోపాటు ఢిల్లీ విపత్తు నిర్వహణ సంస్థ సిబ్బంది, పోలీసులు, అంబులెన్సు సర్వీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. హోటల్‌లో బస చేసిన విదేశీయులు సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం వచ్చినట్లు అధికారులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఈ హోటల్ నడుస్తున్నది.

# పంట వ్యర్థాలు కాలుస్తున్నారా?



**- రైతులకు ఈ శిక్షలు పడే అవకాశం!**

**టీ మీడియా, జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :** వ్యవసాయ పనులు వేగంగా పూర్తి చేసుకుని తదుపరి పంట సాగుకు భూమిని సిద్ధం చేసుకోవాలనే ఉద్దేశంతో చాలామంది రైతులు పంట కోత అనంతరం మిగిలిపోయిన గడ్డి, చెత్త, కట్టె పొరకలు వంటి పంట వ్యర్థాలను తగలబెడుతుంటారు. అయితే ఇది సులభమైన పరిష్కారంలా కనిపించినప్పటికీ పర్యావరణానికి, నేల సారవంతానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. అంతేకాకుండా పంట వ్యర్థాల దహనం చట్టరీత్యా శిక్షార్హమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పంట వ్యర్థాల దహనం వల్ల కలిగే నష్టాలు

పంట అవశేషాలను కాల్చడం వల్ల పెద్దఎత్తున పొగలు వెలువడి వాయు కాలుష్యం పెరుగుతుంది. ఈ పొగలలో ఉండే హానికర వాయువులు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, కంటి మంటలు, అలర్జీలు పెరిగే అవకాశం ఉంటుంది. అదేవిధంగా నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుంది. కార్బన్ డైఆక్సైడ్, మీథేన్ వంటి గ్రీన్‌హౌస్ వాయువులు విడుదల కావడం వల్ల వాతావరణ మార్పులకు కూడా ఇది దోహదపడుతుంది.

ప్రభుత్వాల లక్ష్యం

పంట వ్యర్థాల దహనాన్ని నియంత్రించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడం, నేల సారాన్ని కాపాడడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను నియంత్రించడం మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చట్టాలు, నిబంధనలను అమలు చేస్తున్నాయి. అవసరాన్ని బట్టి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు స్థానికంగా ప్రత్యేక ఆదేశాలు కూడా జారీ చేయవచ్చు.

వాయు కాలుష్య నియంత్రణ చట్టం–1981

ఈ చట్టం ప్రకారం పంట వ్యర్థాలను కాల్చడం వాయు కాలుష్యానికి కారణమయ్యే చర్యగా పరిగణించబడుతుంది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు దీనిపై పర్యవేక్షణ నిర్వహించి ఉల్లంఘనలకు జరిమానాలు విధించవచ్చు. పరిస్థితులను బట్టి ఇతర చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అధికారం వారికి ఉంటుంది.

పర్యావరణ పరిరక్షణ చట్టం–1986

దేశంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రధాన చట్టమైన ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం మరియు కాలుష్య నియంత్రణ సంస్థలు పంట వ్యర్థాల దహనాన్ని నిషేధిస్తూ ప్రత్యేక ఆదేశాలు జారీ చేయవచ్చు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం అవకాశాన్ని కల్పిస్తుంది.

సీఏక్యూఎం చట్టం–2021

ఢిల్లీ మరియు దాని పరిసర రాష్ట్రాల్లో వాయు నాణ్యతను మెరుగుపరచేందుకు రూపొందించిన వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ చట్టం–2021 ప్రకారం పంట వ్యర్థాల దహనంపై కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించవచ్చు.

ఎన్‌జీటీ ఆదేశాలు

జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్?జీటీ) పంట వ్యర్థాల దహనాన్ని పర్యావరణానికి హానికరమైన చర్యగా గుర్తించింది. రైతులు పదేపదే ఈ చర్యలకు పాల్పడకుండా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించింది. అవసరమైతే పర్యావరణ నష్టపరిహారం వసూలు చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.